ప్రజాశక్తి
బుధవారం 11 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తిరిగే

స్వేచ్ఛ లేదా.?

- నా విధులను ఆటంకపరిచే హక్కు మీకెవరిచ్చారు.?
- ఎమ్మెల్యే స్వామి గృహనిర్బంధం..
- పోలీసుల తీరుపై ఆగ్రహం

పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

'నా విధులు, హక్కులను ఆటంకపరిచే హక్కు పోలీసులకెవరిచ్చారు.. శాసనసభ్యుడిగా, ఒక ప్రజాప్రతినిధిగా నియోజకవర్గంలో తిరిగే స్వేచ్ఛ నాకు లేదా..? అని పోలీసుల వైఖరిపై కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల నెల్లూరు జిల్లా, కావలిలో దళితులపై వైసీపీ నాయకులు భౌతికదాడులకు పాల్పడటాన్ని నిరసిస్తూ టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగంగా కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి మంగళవారం ఉదయం కావలి వెళ్లేందుకు సమాయత్తమయ్యారు. దీనిపై ముందుగానే సమాచారం అందుకున్న పోలీసులు శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నుండే ఎమ్మెల్యే స్వామి నివాసం ఉండే టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెంలో నిఘా ఉంచారు. సోమవారం రాత్రి నుండే పోలీసులు నాయుడుపాలెంలో సంచరించడంపై ఏమైందో అర్థం కాక గ్రామస్తులలో కొంత అయోమయం నెలకొంది. ఇదే విషయాన్ని నాయుడుపాలెం గ్రామస్తులు మండల టిడిపి నాయకులకు సమాచారం అందించారు. దీంతో మంగళవారం వేకువజామున మంచు తీవ్రత ఉన్నా.. నియోజకవర్గ టిడిపి నాయకులు పలువురు నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వామి ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే స్వామి ఇంటి వద్ద నుండి బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు చుట్టుముట్టి ఆయనను బలవంతంగా ఇంటిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఎమ్మెల్యే స్వామి ఇంటి ▶ 2లో

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఉత్సాహంగా స్థాయీ సంఘాల సమావేశం

2లో ▶

జడ్పీ ఛైర్పర్సన్ 'బూచేపల్లి'కి సన్మానం

విశ్రాంత ఉద్యోగుల

సమస్యలు పరిష్కరిస్తాం..

మంత్రి సురేష్

మాట్లాడుతున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రవ్యాప్తంగా విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగిన సమావేశంలో మంత్రి డాక్టర్ సురేష్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తారన్నారు. అన్ని వర్గాలనూ మెప్పించాలనే విధంగా పాలన చేస్తున్నారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులతో పాటు ఉద్యోగుల సమస్యలు కొన్ని ఉన్నాయని, వాటన్నింటికీ పరిష్కారం దొరుకుతుందన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం జగన్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. సమావేశంలో ఎపి విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆల్‌ఫ్రెడ్, జిల్లా అధ్యక్షులు విశ్వరూపాచారి, మార్కాపురం యూనిట్ అధ్యక్షులు డాక్టర్ ఇమ్మడిశెట్టి బాలసుబ్బారావు పాల్గొన్నారు.

దొంగ ఓట్లు

తొలగించే వరకూ పోరాటం

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ఓట్లను అభ్యర్థిస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-దరిశి

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి దొంగ ఓట్లు తొలగించే వరకూ పోరాటం చేస్తామని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి అన్నారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. మంగళవారం దర్శిలోని అనేక గ్రామాలలో ఓటర్లను కలిసి.. పిడిఎఫ్ ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ అభ్యర్థులను గెలిపించాలన్నారు. అనంతరం యుటిఎఫ్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఏదోరకంగా గెలవాలనే ఉద్దేశ్యంతో దొంగఓట్లు చేర్పించారన్నారు. పదో తరగతి, ఇంటర్ అర్హతలున్న వారిని కూడా గ్రాడ్యుయేట్ ఓటరుగా చేర్పించడం విచిత్రంగా ఉందన్నారు. ఎన్నికలలో ఓట్లు వేసేవారు గ్రాడ్యుయేట్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికేట్, ఉపాధ్యాయ గుర్తింపు కార్డుగా డిడిఒ జారీ చేరి చేసిన సర్వీస్ సర్టిఫికేట్లు చూపించేలా ఎన్నికల కమిషనరు చర్యలు తీసుకుంటే నకిలీ ఓట్ల బెడద పోయి వాస్తవ ఓటర్లు ఓటు వేస్తారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి, రాజశేఖర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు మీనిగ శ్రీను, రామకోటిరెడ్డి, మండల బాధ్యులు రవికుమార్, వెంటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురిచేడు: నిరంతరం ఉద్యోగ్య, ఉపాధ్యాయ. నిరుద్యోగుల సమస్యలపై పోరాడే వారినే గెలిపించాలని పిడిఎఫ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. కురిచేడు మండలంలో మంగళవారం విస్తృతంగా ప్రచారం ▶ 2లో

ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో తిరిగే స్వేచ్ఛ లేదా.?

(మొదటిపేజీ తరువాయి)

ఎదుటనే బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. 'నా హక్కులను ఆటంకపరిచే హక్కు మీకెవరిచ్చారు.?' అని పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ అధికార పార్టీ వాళ్ళు శాసించారని, యూనిఫామ్ ఉందన్న విషయం కూడా మరిచి ప్రవర్తించొద్దని ఆయన పోలీసులకు హితవు పలికారు. చట్టాన్ని అమలుపరచాల్సిన పోలీసులే చట్టం ఉల్లంఘనకు పాల్పడడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వైసిపి ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు నేరుగా పోలీసు వ్యవస్థ పైనే స్వారీ చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పటికే సమయం మించిపోవడంతో తాను కావలి వెళ్లడం లేదని, నియోజకవర్గంలోని కార్యక్రమాలకు హాజరయ్యేందుకు సహకరించాలని ఎమ్మెల్యే స్వామి పోలీసులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఉదయం 11:40 గంటల సమయంలో పోలీసులు ఎమ్మెల్యే స్వామి ఇంటి వద్ద నుండి నిష్క్రమించడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు ఈదర ప్రభాకర్, బొజ్జ శ్రీనివాసులు, పోకూరి రవీంద్రబాబు, అనుమోలు సుధాకర్, పొనుగోటి పవన్‌కుమార్, కసుకుర్తి భాస్కర్, కొమ్ము భానుచందర్, మేడికొండ శ్రీనివాసరావు, దామచర్ల పిచ్చన్న పాల్గొన్నారు.

దొంగ ఓట్లు తొలగించే వరకూ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ముందుగా యం.పి.యు.పి. పాఠశాల పడమర గంగవరం, జడ్.పి.హైస్కూల్ పొట్లపాడు, కురిచేడులోని వై.ఆర్.జడ్.పి. హైస్కూల్, డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలు, బోధనంపాడులోని హైస్కూల్‌ని సందర్శించి.. అక్కడి ఉపాధ్యాయులను కలిసి.. ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ టి.రాజశేఖర్, జిల్లా కార్యదర్శి డి.వెంకటరెడ్డి, కురిచేడు గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌వలి, అధ్యక్షులు అన్నెం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి యు.మాధవరావు, సీనియర్ నాయకులు అల్లాబక్ష్‌మీరా, ఆర్.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రూ.25 వేల విరాళం అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని మొగల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఆవుల మాలకొండారెడ్డి ఈనెల 18న ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం కోసం రూ.25 వేల విరాళాన్ని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఇంద్ర భూపాల్‌రెడ్డి, గవదకట్ల హరికృష్ణ, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మీనిగ కాశయ్య, మోటాటి సుబ్బారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి, సంఠడి మాష్టార్‌రెడ్డి, జి.సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, బొబ్బ నాగభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

ప్రజాశక్తి-టంగుటూరు

క్రీడలు శారీరక దఢత్వం, మానసిక వికాసానికి దోహద పడతాయని క్రీడల శాఖ జిల్లా చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి తెలిపారు. మండల పరిధిలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-18 షూటింగ్ బాల్ ఎంపికలు మంగళవారం నిర్వహించారు. ఈ ఎంపికలకు జిల్లా నలుమూల పాఠశాలల నుంచి 100 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలుత రాజరాజేశ్వరి షూటింగ్ బాల్ సెలక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిజమైన క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటారని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. పీడీలు తుల్లిబిల్లి అశోక్ బాబు, గుడిపల్లి మురళి, కిరణ్, వెంకట్రావు, మోహన్ రావు, చంద్రశేఖర్, ప్రభాకర్ క్రీడలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత పొత్తూరి పేరయ్య

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-మద్దిపాడు

పోరాట యోధుడు కామ్రేడ్ పొత్తూరి పేరయ్య నాటి, నేటి తరాలకు స్ఫూర్తి ప్రదాత అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని మారెళ్లగుంటపాలెం సమీపంలోని సరోజ్ సేవ ఫౌండేషన్ ఆసారా కేంద్రంలో పొత్తూరి పేరయ్య సంస్మరణ సభ ప్రజానాట్య మండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పొత్తూరి పేరయ్య, సుబ్బమ్మ దంపతులు కుల ఉన్మాదానికి వ్యతిరేకంగా పోరాడినటుల తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచినట్లు తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు పునాటి ఆంజనేయులు మాట్లాడుతూ నేటియువత పేరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత జర్నలిస్ట్ సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పేరయ్య అల్లుడు వెంకటేశ్వర్లు, కిసాన్ సభ జాతీయ అధ్యక్షుడు ఆర్. వెంకయ్య, ఈశ్వరయ్య, ఆర్. రవీంద్రనాథ్, వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ, స్వామి, కె.అరుణ, నాతని బూపతిరావు, చుండూరు రంగారావు, ఉప్పుటూరి ప్రకాశరారావు, పి.వి.చౌదరి, పొత్తూరి పేరయ్య కుటుంబ సభ్యులు పొత్తూరి నారాయణరావు, ప్రేమ పావని, ముప్పరాజు అన్నపూర్ణ, వెంకటేశ్వర్లు, సరోజినీ దేవి, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

కొత్తపట్నంలో న్యాయసేవా సదస్సు

ప్రజాశక్తి- కొత్తపట్నం

స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఉచిత న్యాయ సేవ సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.శ్యాంబాబు మాట్లాడుతూ ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా ,రాజకీయంగా ముందుకు వెళ్లాలన్నారు. అందుకు న్యాయపరంగా ఏ సమస్యలు వచ్చినా న్యాయసేవాధికారి సంస్థ దష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత న్యాయ సదస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బివి.రమణారావు, ఎంపిడిఒ సుజాత, సిడిపిఒ మల్లేశ్వరి, ఎపిఎం రజియా సుల్తానా బేగం, అంగన్‌వాడీలు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయ మూర్తి

ఆర్‌ఎంపి వైద్యుడు హుస్సేన్‌ఖాన్ మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని కొత్తకోట తాళ్లపల్లె గ్రామానికి చెందిన మాజీ సైనికుడు, ఆర్‌ఎంపి వైద్యుడు పఠాన్ హుస్సేన్‌ఖాన్(80) అనారోగ్యంతో మంగళవారం మతి చెందాడు. ఆయన మృతదేహాన్ని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో పలువురు టిడిపి నాయకులు ఉన్నారు. హుస్సేన్ ఖాన్ ఉద్యోగ విరమణ అనంతరం ఆర్‌ఎంపి వైద్యుడిగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-కంభం రూరల్

స్థానిక శ్రీవాసవీ కళాశాలలో డిగ్రీ బికాం మొదటి సంవత్సరం చదువుతున్న పొట్ల రంగజయ అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన జిమ్నాస్టిక్స్ పోటీల్లో ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలు సాధించి ఆల్ రౌండర్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ నెల 8, 9 తేదీల్లో విశాఖపట్నం రాష్ట్రస్థాయిలో జిమ్నాస్టిక్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న రంగజయ రెండు బంగారు పథకాలు సాధించి ఆల్ రౌండ్ ఛాంపియన్‌గా నిలిచింది.పెద్ద నల్ల కాల్వకు గ్రామానికి చెందిన రంగ జయ గతంలో రాష్ట్రస్థాయిలో 30, జాతీయస్థాయిలో 4 ఛాంపియన్‌షిప్‌లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కూన రాము తెలిపారు. బంగారు పతకాలు సాధించిన రంగజయను కళాశాల కరస్పాండెంట్ గోళ్ల సుబ్బరత్నం, అధ్యాపక బందం అభినందించారు.

రూ.15 వేల నగదు అందజేత

పొదిలి : పొదిలి నగర పంచాయతీలో కార్మికుడి పనిచేస్తున్న దార్ల ఆదెయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం ఆదెయ్య కుటుంబ సభ్యులకు రూ.15 వేల నగదు అందజేశారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, నగర పంచాయతీ సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి నివాళి

వెలిగండ్ల : మండల పరిధిలోని తమ్మినేనిపల్లి గ్రామానికి టిడిపి కార్యకర్త కర్నాటి విష్ణువర్ధన్‌రెడ్డి ఈ నెల 8న హైదరాబాద్‌లో కారు ప్రమాదంలో మృతిచెందాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డివెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి,నాయకులు ఆవుల మాలకొండారెడ్డి, మౌలాషా, తదితరులు విష్ణువర్ధన్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

దావా సమను

సిపిసి ఆర్డర్ 5 రూల్ 1 అండ్ 5

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్ నెం: 29/2022

ఆకుల నాగశంకరరావు ...పిటీషనర్

వర్సెస్

బచ్చలకూరి విజయమ్మ ...డిఫెండెంట్

టు,

డిఫెండెంట్

బచ్చలకూరి విజయమ్మ, వయసు: 65 సం॥

భర్త: చిలక డేవిడ్ ప్రకాశరావు,

రిటైర్డ్ ఎంప్లాయి, 1వ వార్డు,

ఆర్‌టిసి బస్టాండు దగ్గర, మార్కాపురం టౌన్.

పై నెంబరు దావా వాది పేర 31-8-2018 తేదీన నీవు వ్రాసి ఇచ్చిన ప్రామిసరి నోటు బాకీ పరిహారం నిమిత్తం నీ పైన పై కోర్టులో పై నెంబరు దావాను దాఖలు చేసియున్నాడు. అయితే దావా సమన్సు పలు పర్యాయములు పంపగా నీవు అందుకోనందున నీకు ముట్టని కారణము చేత ఈ దిన ప్రతిక దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 30-01-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో నీవు స్వయముగా గాని, నీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసు కొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేదీ: 30-01-2023

వి. శ్రీనివాసరావు

వాది తరపు అడ్వకేట్

మార్కాపురం.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.

O.S.No 538/2021.

Between:

Sri Lakshmi Durga Metal Mart,
Represented by its Proprietor,
Sri Pathigalli Sekhar. ....Plaintiff.

And:

1. Sai Lakshmi Tulasi Ferrous Pvt Ltd, Represented by its Managing Director, Smt Leela Madhavi Arega.
2. Smt Leela Madhavi Arega,
3. Sri Ashok Reddy Arega,
4. Sri Naga Venkata Lakshmi Hari Kishore,
5. Sri Nageswara Rao Mandapalli. ....Defendants.

To

THE DEFENDANTS 4 AND 5:

1. Sri Naga Venkata Lakshmi Hari Kishore, Director, Sai Lakshmi Tulasi Ferrous Pvt Ltd, R/o Plot No 537 and 538, Industrial Growth Center, APIIC, Gundlapally, Maddipadu Mandal, Prakasam District - 523 211.
2. Sri Nageswara Rao Mandapalli, Director, Sai Lakshmi Tulasi Ferrous Pvt Ltd, R/o Plot No 537 and 538, Industrial Growth Center, APIIC, Gundlapally, Maddipadu Mandal, Prakasam District - 523 211.

Please take notice that the above named plaintiff instituted the above matter against you and the same stands posted on 31st day of **January 2023 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at **10.30 A.M.,** failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA,
BODDU KARTHIK,
ADVOCATES,
VIZIANAGARAM.
Phone: 9492019394.
08922-222646.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

A.S. No. 13 / 2016

నిమ్మకాయల సుశీల - అప్పిలెంట్

Vs

తన్నీరు మాలకొండయ్య (Died)

మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,

5. కుంచాల మహేష్, తండ్రి మాధవ,
6. కుంచాల యశ్వంత్, తండ్రి మాధవ,
7. కుంచాల మణిగాయిత్రి, తండ్రి మాధవ

రెస్పాండెంట్లు 5 నుండి 7 మైనర్లు అయినందున గార్డియన్ / తండ్రి కుంచాల మహేష్, తండ్రి మాలకొండయ్య, రావులకొల్లు గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరున్ను అప్పిలెంట్ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S. No.282 / 2003 నందు తీర్పుపై అప్పీలు దాఖలు చేసినందున, శ్రీ కోర్టు వారు మీకు నోటీసు ఆర్డరు చేసినారు. కాబట్టి వాయిదా రోజు అనగా 18.1.2023 తేదిన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై కేసు నీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా :18.1.2023

బి.వి. మురళీకృష్ణ

అప్పిలెంట్ తరపు న్యాయవాది

ఉప్పుగుండూరులో రేషన్ బియ్యం పట్టివేత

- ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ దాడులు
- ఒంగోలులోని ఒక కార్పొరేటర్ భర్త ప్రమేయం?
- మణికంఠ రైస్ మిల్లులో 730 బస్తాలు స్వాధీనం
- గతంలో ఇదే మిల్లులో 5 వేల బస్తాలు లభ్యం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులోని మణికంఠ రైస్ మిల్లులో రేషన్ బియ్యం పట్టుబడిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల మేరకు.. పేదలకు చెందాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా తరలి వెళుతున్నట్లు సమాచారం అందడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి అశోక్ కుమార్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఉప్పుగుండూరులోని మణికంఠ రైస్ మిల్లులో భారీ మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు. ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమార్కుడు ఉప్పుగుండూరు లోని రైస్ మిల్లును అద్దెకు తీసుకొని రాత్రివేళల్లో స్టోరెక్స్ మిషన్ ద్వారా పాలిష్ వేసి సన్నబియ్యంగా మార్చి 25కేజీల ప్యాకింగ్ మార్చి ఇతర ప్రాంతాలకు తరలించి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఇదే మిల్లులో సుమారు 5వేల బస్తాల రేషన్ బియ్యం అధికారులు పట్టుకున్న సంఘటన విదితమే. నామమాత్రంగా కేసులు నమోదు చేశారు. ఆ సంఘటనలో అధికార పార్టీల నేతల ప్రమేయం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలో వైసిపి నేత, ఒంగోలులోని ఒక కార్పొరేటరు భర్త, కనుసన్నలతో ఈ దందా జరిగినట్లు సమాచారం. తెల్లవారుజాము నుంచి దాడులు నిర్వహించినా అధికార పార్టీకి చెందిన నేతల నుంచి అధికారులకు ఫోను కాల్స్ రావడంతో అధికారులు మంగళవారం అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇందులో

మణికంఠ రైసు మిల్లు

అధికార పార్టీకి చెందిన నాయకుల ఒత్తిడి ఉన్నట్లు చెబుతున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో అక్రమార్కుడు ఈ దందా సాగిస్తున్నారు. ఈ దాడుల్లో 25 కేజీలవి 660 బస్తాలు, 50 కేజీలవి 70 బస్తాలు, మొత్తం 730 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. చీరాలకు చెందిన దొడ్డక శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి అశోక్ కుమార్ తెలిపారు.

చోరీకి గురయిన ఇల్లు

గృహాల్లో చోరీ

ప్రజాశక్తి-గిద్దలూరు

నగర పంచాయతీ పరిధిలోని రాచర్ల రోడ్డు, సాయికృష్ణా నగర్‌లోని ఐదు గృహాల్లో గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. షేక్ రసూల్ అనే విద్యుత్ శాఖ ఉద్యోగి ఇంట్లో సుమారు రూ.1,36,000 నగదు, 3తులాల బంగారు నగలు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు గిద్దలూరు సిఐ ఫిరోజ్, ఎస్ఐ బ్రహ్మనాయుడు, సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు ఎల్ జయరాజు

సబ్ ప్లాన్‌పై కెవిపిఎస్ రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-చీరాల: స్థానిక ఎన్జీవో కార్యాలయంలో వివిధ ప్రజా సంఘ నాయకులతో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి కెవిపిఎస్ రాష్ట్ర పార్టీ సభ్యుడు లింగం జయరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోలా శరత్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నెలాఖరుతో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ గడువు ముగుస్తుందని, తిరిగి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరతున్నామని అన్నారు. అయితే ఎస్సీలకు 17 శాతం మరియు ఎస్టీలకు 7 శాతం బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మరి ఇతర ప్రజా సంఘాల నాయకులు బలహీన వర్గాల ప్రతినిధి గోసాల ఆశీర్వాదం ప్రజా ఐక్యవేదిక నాయకుడు గుమ్మడి యేసు రత్నం, ఎమ్మార్పీఎస్ నాయకుడు లక్ష్మీ నర్సయ్య, బీఎస్పీ నాయకుడు దుడ్డు భాస్కర్, షేక్ జిలాని, సిఐటియు నాయకులు ఎన్ బాబురావు, చీరాల నియోజకవర్గ సాధన సంఘం నాయకులు శీలం రవికుమార్, దేవరపల్లి కోటేశ్వరరావు, ఏ రామారావు, జి హరిహరరావు, ఎస్ చిరంజీవి, గోసాల సుధాకర్, జనసేన నాయకులు శివరాం, ప్రసాద్, జ్యోతి రమేష్ బాబు గొట్టిపాటి కమలాకర్, వైసీపీ నాయకులు నీలం శామ్యూల్ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో బోడవాడ ఆవుకు ప్రథమ బహుమతి

ప్రజాశక్తి-పర్చూరు: పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతికి చెందిన ఆవుల అందాల పోటీల్లో బాపట్ల జిల్లా పర్చూరు మండలం బోడవాడకు చెందిన ఆవు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. గ్రామ సర్పంచ్ కూనంనేని బాపూజీకి చెందిన ఒంగోలు జాతి ఆవు లక్షరూపాయల నగదును గెలుచుకొని ప్రథమ బహుమతిని సాధించింది. ఆవులపై మమకారంతో ఎంత ఖర్చు అయినా వీటిని పెంచుతున్నట్లు సర్పంచ్ బాపూజీ తెలిపారు. మంత్రి రంగనాథరాజు చేతుల మీదుగా ఈ బహుమతిని అందుకున్నామన్నారు. వీరి వెంట స్థానికులు చెరుకూరి శ్రీధర్, చెరుకూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్య మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి నాగార్జున

ఎట్టకేలకు రాజీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు: భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో హత్యకు గురైన కనపర్తి శ్రావ్య కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మృతదేహానికి అంత్యక్రియలు జరిపేదిలేదని గ్రామస్థులు పట్టుపట్టి ఎట్టకేలకు రాజీ కుదిర్చారు. శ్రావ్య ఇద్దరు కుమారులకు రెండు లక్షల చొప్పున నగదు, మృతికి కారకుడైన కిరేష్‌కు చెందిన ఒక గృహం పిల్లలకు రాసి ఇచ్చేవిధంగా ఒప్పందం కుదిర్చారు. గ్రామస్తులు ఐక్యంగా మృతురాలి కుటుంబానికి న్యాయం చేసేవిధంగా కృషి చెయ్యటం అభినందనీయమని పలువురు ప్రసంశించారు. కాగా మతదేహానికి కిరేష్ చేత అంత్యక్రియలు జరిపించాలని జరిగిన ఒప్పందంలో మాత్రం కిరేష్ ఒప్పంద సంతకాలు అనంతరం కింద పడిపోవడంతో అతనిని చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఇరు కుటుంబాల మధ్య రాజీ కుదరటంతో పోలీసులకు ఊపిరి పీల్చుకున్నారు. శ్రావ్య కుటుంబానికి తగిన న్యాయం జరిగేవిధంగా చూస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున హామీ ఇచ్చారు. శ్రావ్య మృతదేహాన్ని మంత్రి సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

కొట్ల బజారులో కొలతలు

ప్రజాశక్తి-పర్చూరు

సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆదేశాలతో ఆక్రమణలు గుర్తించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పర్చూరు కొట్ల బజారులో ఆక్రమణదారుల వివరాలు ఇవ్వాలని న్యాయవాది తెలనాకుల సురేష్ 2022 ఫిబ్రవరిలో సమాచార హక్కు చట్టం కింద పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేశారు. తగిన సమాచారం ఇవ్వకపోవటంతో కమిషనర్‌కు అప్పీలు చేశారు. అప్పటి అధికారులు స్పందించకపోవటంతో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈ నెల 6వ తేదీన కమీషనర్ ఐ రాజ విచారణ జరిపారు. 2 వారాల సమయంలో దరఖాస్తుదారుడి సమక్షంలో కొలతలు వేసి ఇవ్వాలని, నివేదికను సమాచార కమిషనర్ కార్యాలయానికి పంపాలని ఎంపిడిఓ లక్ష్మీదేవి పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. దీనిలో భాగంగా మంగళవారం ఎంపిడిఓ లక్ష్మీదేవి, సర్వేయర్ సురేష్, పంచాయతీ కార్యదర్శి కె రాణి కొలతలు వేయించారు. కొలతలు పూర్తయిన వెంటనే ఆక్రమణదారుల జాబితా సిద్ధం చేసి కమిషనర్‌కు, దరఖాస్తుదారునికి అందజేస్తామని అధికారులు వివరించారు. పోలీసు క్వార్టర్స్‌కు సంబంధించిన స్థలం కూడా కొంతమేర ఉండటం గమనార్హం.

గ్రామీణ కళలను ప్రోత్సహించటం అభినందనీయం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఎన్‌టిఆర్ కళాపరిషత్ గత 18 సంవత్సరాలుగా ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు జరుపుతూ గ్రామీణ కళలను ప్రోత్సహించటం అభినందనీయమని పలువురు ప్రముఖులు ఈదర హరిబాబును అభినందించారు. ఇంకొల్లులో 2వ రోజు ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతిరూపంగా కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. మంగళవారం ఉత్సవాల ప్రాంగణం ప్రేక్షకులతో కళకళలాడింది. యూనివర్సల్ హైస్కూలు పూసపాడు విద్యార్థులు జానపద కళామేళా అందరినీ ఆకట్టుకుంది. జాన్ మాస్టారు విద్యార్థులచే ప్రదర్శించిన కోలాట ప్రదర్శన అందరినీ అబ్బురపరిచింది. వినుకొండ శ్రీదత్త వెంకటేశ్వర మహిళా కోలాట సమాజం వారు నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. ఇంకొల్లు నివేదిత హైస్కూలు విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇంకొల్లుకు చెందిన కొల్లూరి పానకాలు చౌదరి దుర్యోధన ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. అన్నమయ్య జిల్లా రూరల్ ఎడ్యుకేషన్ సెంటర్ విశిష్ఠ పాఠశాల విద్యార్థులు పంచతంత్రం, తోలు బొమ్మలాటను ప్రదర్శించారు. కృష్ణేశ్వరరావు రచించిన సంపద నాటిక అందరినీ ఆలోచింపచేసింది.

కోలాటం వేస్తున్న యూనివర్సల్ హైస్కూలు చిన్నారులు

డ్రైవర్ నాగులు మృతి

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు ప్రాంతంలో 'డ్రైవర్ నాగులు'గా పేరుపొందిన అన్నంగి నాగయ్య(80) మంగళవారం ఉదయం మరణించారు. వృద్ధాప్యం కారణంగా కొంత ఇబ్బంది పడుతున్న నాగయ్య.. మంగళవారం ఉదయం హఠాత్తుగా మరణించారు. నాగయ్య స్వగ్రామం కొరిసపాడు మండలం ఎర్రబాలెం గ్రామం. పంగులూరు గ్రామంలో పెళ్లి చేసుకొని ఇక్కడే స్థిరపడిపోయాడు. ఈ ప్రాంతంలో వ్యవసాయంలో యాంత్రికరణ రాకముందు, ఎద్దులతో వ్యవసాయం చేసేవారు. అయితే నాగయ్య ఆయన స్వగ్రామంలో టాక్టర్ నడపడం నేర్చుకొని, సుమారు 50 ఏళ్ల క్రితం పంగులూరుకు ట్రాక్టర్ తీసుకునివచ్చాడు. ఇక్కడ ట్రాక్టర్‌తో వ్యవసాయం మొదలు పెట్టింది నాగయ్యే. ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తూ రైతాంగాన్ని ఆకట్టుకొని, అనేకమంది యువకులకు ట్రాక్టర్ నడపటం, ట్రాక్టర్‌తో వ్యవసాయం చేయటం నేర్పించారు. ఆయన దగ్గర నేర్చుకున్న అనేకమంది శిష్యులు పలు ప్రాంతాల్లో డాక్టర్ వ్యవసాయాన్ని మొదలుపెట్టారు. ట్రాక్టర్‌తో వ్యవసాయాన్ని బాగా చేస్తాడని, రైతులంతా తమ పొలాల్లో వ్యవసాయానికి నాగయ్యనే పిలుస్తారు. దీంతో అందరూ "డ్రైవర్ నాగులు" అని అభిమానంగా పిలుచుకునేవారు. ఆయనకు 70 ఏళ్ల వయసు వచ్చేవరకు ట్రాక్టర్ వ్యవసాయం చేస్తూనే ఉన్నాడు. అనేకమంది శిష్యులను తయారు చేశాడు. నాగయ్య వృద్ధాప్యం వల్ల కొద్దిరోజులుగా బలహీనపడ్డాడు. మంగళవారం హఠాత్తుగా మరణించారు. నాగయ్యకు భార్య ఆదెమ్మ, కుమారులు రవికుమార్, మురళి, కుమార్తెలు విమలమ్మ, జయమ్మ, భాగ్యలక్ష్మి ఉన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ రత్న ప్రసాద్

ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకం

ప్రజాశక్తి-చెరుకుపల్లి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పని దినాలను సక్రమంగా కల్పించి వారికి చేయూతను అందించాలని మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర్ రత్నప్రసాద్ సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుగా మంగళవారం ఇరువురికి నియామక పత్రాలు అంద జేశారు. ఆళ్లవారిపాలెం ఫీల్డ్ అసిస్టెంట్‌గా కూరేటి గోపికృష్ణ, తూర్పుపాలెం ఫీల్డ్ అసిస్టెంట్‌గా కైతేపల్లి స్రవంతిలకు నియామక పత్రాలు అందజేశారు. నియమి తులైన ఇరువురు సక్రమంగా కృషిచేసి ఉపాధి హామీ పథకం విధులు సక్రమంగా నిర్వహించి, కూలీలకు చేయూత అందించాలని కోరారు. ఎంపీడీవో బి శ్రీనివాసరావు, ఆళ్లవారిపాలెం సర్పంచ్ కూరేటి శ్రీనివాసరావు, తూర్పుపాలెం సర్పంచ్ తూము రమాదేవి వెంకట నాగ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల ధర్నా

ఫేస్ యాప్ రద్దు చేయాలి • పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను విడుదల చేయాలి • యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ

ప్రజాశక్తి-రేపల్లె

అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఫేస్ యాప్ ను రద్దు చేయాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రేపల్లెలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఐసీడీఎస్ రేపల్లె ప్రాజెక్టు సీడీపీఓ డి మాణిక్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ సెంటర్‌లో పేద గర్భిణులు, బాలింతలు, పిల్లలు అనేక రకాల సేవలు పొందుతున్నారు. వారికి సేవలందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్లలో మౌలిక వసతులు లేక, విద్యుత్ సౌకర్యాలు లేక కొన్ని సెంటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల హాజరు కోసం ఫేస్ యాప్‌ను తీసుకురావడం సరైంది కాదన్నారు. వెంటనే రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని అన్నారు. హెల్పర్లకు ప్రమోషన్లు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్‌లో రాజకీయ జోక్యం ఆపాలని కోరారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో ఆపిన ఆరోగ్యశ్రీని అమలు చేయాలని కోరారు. విద్యుత్ బిల్లులు, ఇతర సంక్షేమ బిల్లులు, 5 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు నిర్మల జోతి, గహలక్ష్మీ చలమ్మ, సూర్యలక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ఎమ్మెల్యే స్వామి గృహ నిర్బంధం దారుణం

పోలీసుల తీరును ఖండించిన ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రజాప్రతినిధి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండెపి ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి ఇంటి వద్ద పోలీసులు మోహరించి, నిర్బంధించడాన్ని ఖండిస్తూ ఏలూరి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తూర్పునాయుడుపాలెంలో ఎమ్మెల్యే నివాసం వద్ద పోలీసులు మోహరించటంతో ప్రజలలో భయానక వాతావరణం నెలకొందన్నారు. ఎస్సీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ చలో కావలికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో బాధిత దళిత కుటుంబాన్ని పరామర్శించడం రాజ్యాంగ విరుద్ధమా? అని ఏలూరి ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుని గృహ నిర్బంధం చేయడం, అరెస్టులు చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులను ప్రజా ప్రతినిధులను నిర్బంధించడానికి ఉపయోగించడం వైసిపి ప్రభుత్వ నీతిమాలిన చర్య అని ఏలూరి ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వ అక్రమాలను ప్రశ్నించే వారిపై పోలీసులను ఉపయోగించి అక్రమంగా గృహనిర్బంధానికి గురి చేస్తే వారికి ప్రజలే త్వరలో తగిన గుణపాఠం చెబుతారని ఏలూరి హెచ్చరించారు.

భారీ కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

ఉత్సాహంగా అనగాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ జన్మ దినోత్సవం మంగళవారం టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రేపల్లె నియోజకవర్గంలోని మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 కేజీల కేక్‌ను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కట్ చేసి అందరికీ పంచారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సిపిఎం నాయకులు సిహెచ్ మణిలాల్, వేగేసిన నరేంద్రవర్మ, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె, నగరం రూరల్ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు వందలాదిగా పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. అనగానికి గజమాల వేసి తమ అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వందల సంఖ్యలో జనాలు రావడంతో కార్యాలయం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే అనగాని పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పట్టాభి రామారావు, రూరల్ కన్వీనర్ కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జీవీ నాగేశ్వరరావు, కమతం శివ, ఎర్రగడ్డ ధర్మ తేజ, తెలుగు యువత నాయకులు కొలసాని రాము, ఉప్పాల సాంబశివరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.25 వేలు విరాళం

ప్రజాశక్తి-రేపల్లె

పేటేరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఓంకారం గుడికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు రూ.25 వేల విరాళం ఇచ్చారు. రేపల్లె పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి బాపట్ల జిల్లా వైసి లీగల్ సెల్ అధ్యక్షులు అల్లంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు రావు ప్రభాకరరావు, బోర్డు మెంబర్స్ వైసిపి నాయకులు పాల్గొని నగదు అందించారు.

సీఈసీ విద్యార్థిని అపర్ణకు..

జేఎన్టీయూకే స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్

ప్రజాశక్తి-వేటపాలెం

జేఎన్టీయూ కాకినాడ అంతర్ కళాశాల పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్ట్రాంగ్ ఉమెన్ టైటిల్‌ను చీరాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దుడ్డు అపర్ణ సాధించారు. ఈనెల 7, 8 తేదీలలో రాజాంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో 69 కేజీల విభాగంలో బరిలోకి దిగిన అపర్ణ యూనివర్సిటీ రికార్డును బద్దలు కొడుతూ మొత్తం 430 కేజీల బరువును ఎత్తి బంగారు పతకం సాధించి స్ట్రాంగ్ ఉమెన్‌గా నిలిచారు. ఫిబ్రవరిలో అఖిల భారత విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ ఎంతో కష్టమైన పవర్ లిఫ్టింగ్ లాంటి క్రీడల్లో బాలికలు రాణించటం అరుదైన విషయమని అన్నారు. రికార్డులు బద్దలు కొడుతూ స్ట్రాంగ్ ఉమెన్‌గా తమ కళాశాలకు చెందిన విద్యార్థిని అపర్ణ నిలవటం హర్షణీయమన్నారు. విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చేలా అపర్ణ సాధించిన విజయం ఆదర్శనీయమన్నారు. కళాశాల క్రీడాకారులకు తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా అపర్ణ బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు. విజేత అపర్ణ మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు అందించిన సహకారంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసిహెచ్ ఓడీ బషీర్, పిడి కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విజేత అపర్ణను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవికుమార్

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న..

డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

జిల్లా వైద్య విద్య కమిటీ సభ్యులు బండ్ల తిరుమలాదేవి డిమాండ్

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక పిహెచ్‌సి డాక్టర్ ఎం ప్రభాకర్‌రావు విధుల పట్ల నిర్లక్ష్యంపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల జడ్‌పిటిసి బండ్ల తిరుమలాదేవి ఫిర్యాదు చేశారు. మంగళవారం ఉమ్మడి జిల్లా పరిషత్ స్థాయి సంఘాల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేటపాలెం మండల జడ్‌పిటిసి తిరుమలాదేవి, జడ్పీ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, నిరుపేద ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారన్నారు. రోగులను దురుసుగా మాట్లాడడం, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అటెస్టేషన్ సంతకాలు చేయనని చెప్పడం తదితర కారణాల వల్ల 150 మందికి అందాల్సిన వైద్యసేవలు ప్రస్తుతం 50 మందికి తగ్గిపోయిందన్నారు. హాస్పటల్‌లో పని చేసే కింది స్థాయి సిబ్బందిని వేధింపులకు గురి చేయడంపై సమగ్ర విచారణ జరపాలని తిరుమలాదేవి డిమాండ్ చేశారు.

జడ్పీ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు ఫిర్యాదు చేస్తున్న తిరుమలాదేవి

రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా: ఎస్‌పి

ప్రజాశక్తి-చీరాల

రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై పోలీసు నిఘా వ్యవస్థ పెంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. మంగళవారం ఆయన చీరాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీకి ముందుగా సిబ్బంది నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. చీరాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయ మహిళ పోలీసులతో, స్టేషన్ పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు చేస్తున్న విధుల గురించి వాకబు చేశారు. మహిళా పోలీస్ డ్యూటీ ట్రాకర్ వెబ్ సైట్‌లో వారి రోజువారి విధుల వివరాలను పొందుపరుస్తున్నారా? లేదా..? అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి? రౌడీలు అనుమానితులు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు? వారి కదలికల గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ దగ్గరలో సంక్రాంతి పండుగ ఉన్నది కనుక కోడి పందేలు, జూదం వంటి ఆ సాంఘిక కార్యకలాపాలు గురించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెంటనే స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలని అన్నారు. గతంలో కోడిపందేలు ఆడుతూ పట్టుబడిన వారిపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. మహిళలపై, చిన్న పిల్లలపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఒంటరి మహిళలను గుర్తించి తరచూ వారి ఇంటిని సందర్శిస్తూ ఉండాలని, సైబర్ నేరాల గురించి, లోన్ యాప్‌ల మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం జిల్లా ఎస్పీ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ వార్షిక తనిఖీలు చీరాల సబ్ డివిజన్ ఎస్డిపిఓ పి శ్రీకాంత్, చీరాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి సోమశేఖర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, ఎస్పీ సీసీ హరికృష్ణ, చీరాల రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

చీకటి జీవోను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి - గిద్దలూరు రూరల్

రోడ్లపై సభలు ,సమావేశాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబరు 1ని రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్ వద్ద సివిల్ సప్లై హమాలీ ముఠా కార్మికులు, నగర పంచాయితీ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ,కుమ్మరాంకట్ట సెంటర్లో పెయింట్ కార్మికులు నిరసన తెలిపారు. అనంతరం జీవో నంబరు 1 కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.నర్సింహులు మాట్లా డుతూ జీవో నెంబర్ 1 ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ఉందని అన్నారు. జీవో నంబర్ 1ని రద్దు చేసే వరకూ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ కార్మికులు పి. శ్రీనివాసులు, చంటి ,తిరుమలరావు ,పిచ్చిరెడ్డి ,మున్సిపల్ వర్కర్స్ మురళి, నాగయ్య, పెయింటింగ్ వర్కర్లు ఆబేలు, భాస్కర్ పాల్గొన్నారు.**పొదిలి :** రోడ్లపై సభలు ,సమావేశాలు, ప్రదర్శనలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో నంబర్ 1ని రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నగర పంచాయతీ, సివిల్ సప్లై గోడౌన్ పాయింట్ వద్ద కార్మికులు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.**సిసిపల్లి :** జీవో నంబర్ 1ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూవ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు జనార్దన్, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్.తిరుపతిరెడ్డి, ఆటో యూనియన్ నాయకులు ఇ.ప్రభాకర్, ఎన్. ఇజ్రాయేలుపాల్గొన్నారు.**కురిచేడు :** రోడ్లపై సభలు ,సమావేశాలు, ప్రదర్శనలను నిషేధిస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబరు1ని రద్దు చేయాలని సిఐటియు మండల గౌరవాధ్యక్షుడు సందు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో జీవో నంబర్ 1 కాపీలను పంచాయతీ కార్మికుల సంఘం నాయకుడు ఎల్.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా సందు వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐబియు మండల అధ్యక్షుడు కేసనపల్లి సాల్మన్, గండి శ్రీను, యోగేశ్వరమ్మ, సుబ్బారావు, ఏసుదాసు, దేవదాసు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



పొదిలిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. దోర్నాల-2 సచివాలయం పరిధిలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

గడపగడపకూలో మంత్రి ఆదిమూలపు సురేష్

ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, సర్పంచి చిత్తూరి హరిక, సర్పంచి అమ్మిరెడ్డి రామిరెడ్డి, వైసిపి నాయకులు గంటా గురువారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, గుమ్మా యల్లేష్, అల్లు ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు. **కురిచేడు :** పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. మండల పరిధిలోని ఆవులమంద గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేణుగోపాల్ గడపగడపకూ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొల్లి కొండయ్య, మేరువ పిచ్చిరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, తహశీల్దారు నాగుల్ మీరా, ఎంపిడిఒ వి. భవ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి-పొదిలి

కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ఐక్యపోరాటాల ద్వారా కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ తెలిపారు. సిఐటియు అఖిల భారత 17వ మహాసభలు ఈనెల జనవరి 18 నుంచి 22 వరకూ బెంగుళూరులో నిర్వహిస్తున్న సందర్భంగా ఆలిండియా కమిటి పిలుపు మేరకు ఆర్‌టిసి డిపో, నగర పంచాయతీ కార్యాలయం, సివిల్ సప్లై స్టాక్ పాయింట్ల వద్ద సిఐటియు జెండాలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఐక్యత, పోరాటం నినాదంతో 1970లో ఆవిర్భవించిన సిఐటియు నేటి వరకూ దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేయటంలో కీలకపాత్ర వహించిందన్నారు. 1974లో రైల్వే కార్మికుల సమ్మె నుంచి 2022 మార్చి 28, 29 దేశవ్యాప్త సమ్మె వరకూ కార్మికులు, సంఘాల మధ్య ఐక్యత సాధిస్తూ పాలకవర్గాల కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అడుగడుగునా అడ్డు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండల అధ్యక్షుడు ఎం.వెంకట్రావు, ఎస్‌డబ్ల్యుఎఫ్ పొదిలి డిపో అధ్యక్ష కార్యదర్శులు వేణు, ఎం.సురేష్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ పొదిలి నగర పంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు జి.నాగులు, డి.సుబ్బయ్య, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ కె.శేషయ్య, కె.ప్రసాద్, వెంకటయ్య, నర్సయ్య పాల్గొన్నారు. **కురిచేడు :** పోరాటాల తోనే ప్రయివేటీకరణ విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు మండల అధ్యక్షుడు కేసనపల్లి సాల్మన్ తెలిపారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ నాయకుడు ఎల్.అశోక్ కుమార్, సుబ్బారావు, దేవదాసు, కుమారి, గండి శ్రీను, ఏసమ్మ, అబ్రహం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు యోగేశ్వరమ్మ పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని పేర్నమిట్టలో మున్సిపల్ కార్మికులు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బంకా సుబ్బారావు, మున్సిపల్ కార్మికులు వెంకటేశ్వర్లు, తిరుపాలు, రంగయ్య, ప్రతాప్ రాఘవయ్య, శ్రీను పాల్గొన్నారు. **మద్దిపాడు :** సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక బస్టాండ్ సెంటర్లో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బా ఆదిలక్ష్మి, దాగూర్, సుబ్బారావు, బాబు పాల్గొన్నారు. **చీమకుర్తి :** సిఐటియు అఖిల భారత 17వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గ్రానైట్ వర్కర్స్ యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులు, బిందె ఆంజనేయులు, సుబ్బారావు, హనుమ, అప్పలనాయుడు, కనకరాజు, సర్వస్సు, పుల్లయ్య, వెంకటేష్, జానీ పాల్గొన్నారు.**కొండెపి :** సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి.వందనం, నాయకులు వై.రూబెన్ పాల్గొన్నారు. **దొనకొండ :** సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సివిల్ సప్లయి గోడౌన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, మండల అధ్యక్షుడు మురికిపూడి ఆదాము, సిఐటియు నాయకులు సిహెచ్.అంజయ్య, కర్నా కృష్ణ, కర్నా హనుమయ్య, ముఠా కార్మికులు పోరుమామిళ్ళ, వెంకటేశ్వర్లు, క్రిష్ణ, కటికల రాజయ్య, రామయ్య పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు మండల నాయకులు అరుణ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి, కాశయ్య, పెద్దిరాజు, రోషమ్మ, కోటమ్మ, దేవమ్మ ,అచ్చయ్య, బాబు, వెంకటయ్య పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని సిఐటియు జిల్లా నాయకులు పివి.శేషయ్య తెలిపారు. సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** సిఐటియు జాతీయ మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజాసంఘాల కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు ఎన్.రామారావు, నాయకులు జి. బసవ పున్నయ్య, సంజీవ పాల్గొన్నారు. **సిసిపల్లి :** సిఐటియు అఖిల భారత మహాసభల సందర్భంగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల సెంటర్లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.ప్రభాకర్, ఆటో, ఆశా,తాపీవర్కర్స్, పారిశుధ్య కార్మికులు చిన్నతిరుపతిరెడ్డి, సిహెచ్.ఆశీర్వాదం, భాగ్యమ్మ, దీవెనమ్మ పాల్గొన్నారు

సంతనూతలపాడులో జెండాను ఆవిష్కరిస్తున్న కార్మికులు

వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకెతో డాక్టర్ అశోక్‌రెడ్డి

జంకెను కలిసిన డాక్టర్ బత్తుల

ప్రజాశక్తి -శింగరాయకొండ

వైసిపి జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని వైసిపి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెలలో జరగనున్న తమ కుమార్తె వివాహానికి హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా వారి మధ్య జిల్లా రాజకీయాలపై చర్చ సాగింది. ఈ కార్యక్రమంలో పాత శింగరాయకొండ శ్రీ వరహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు, వైసిపి నాయకుడు నున్నా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

18న పద్య పోటీలు

ప్రజాశక్తి-పొదిలి

ప్రజాకవి వేమన జయంతిని పురస్కరించుకుని పాఠశాల, మండల స్థాయిలో ఈ నెల 18,19 తేదీల్లో వేమన పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, కరిముల్లా బేగ్ ఓ ప్రకటనలో తెలిపారు. 18న పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నాలుగు విభాగాలుగా పద్య పఠన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19న పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక దశ నుంచి ఇంటర్ వరకూ నాలుగు దశల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 3-5 తరగతులకు సబ్ జూనియర్స్, 6-8 తరగతులకు జూనియర్స్, 9-10 తరగతులకు సబ్ సీనియర్స్, 11-12 తరగతుల విద్యార్థులకు సీనియర్స్ విభాగంలో పద్య పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంక్రాంతి సంబరాల్లో విద్యార్థినులు

ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక చీమకుర్తి పబ్లిక్ స్కూలులో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లక్ష్మీశారద ఈ సంబరాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సువర్ణ, పాఠశాల సెక్రటరీ చంద్రశేఖర్, డైరెక్టర్ విద్యాపవన్, అడ్మియుజర్ హేనుమంత రావు,హెచ్ఎం వీరాస్వామి, కోటేశ్వరరావు, అనసూయ పాల్గొన్నారు.

రంగోళి పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాల శ్రీనివాసా చార్యులు ఆధ్వర్యంలో మంగళవారం రంగోళి పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సాహంతో రంగు రంగుల ముగ్గులను వేశారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రదీప్, శ్రీనివాస్,' రామకోటయ్య, ఝాన్సీ, డాక్టర్ తిరుపతయ్య, డాక్టర్ సుజాత, డాక్టర్ విజయా నాయక్, వెంకటేశ్వరరెడ్డి, రాజా నాయక్, వలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-వెలిగండ్ల

అంగన్‌వాడీలకు కనీసవేతనం నెలకు రూ.26 వేలు ఇచ్చి, ఫేస్ యాప్ రద్దు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గొర్రె ముప్పు సలోమి మాట్లాడుతూ పర్యవేక్షణ పేరుతో అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ వెంకటశ్రీలక్ష్మి, బాల నాగమ్మ, పార్వతి, అనిశెట్టి నారాయణమ్మ ,ప్రసన్న,రమాదేవి పాల్గొన్నారు. **యర్రగొండపాలెం** :అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డివిజన్ గౌరవాధ్యక్షుడు షేక్ అమీర్‌బాషా, సిఐటియు మండల కార్యదర్శి టంగుటూరి సత్య నారాయణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సుబ్బమ్మ, సుభాషిణి, పద్మావతి, నాగమణి, సుబ్బరత్తాలు, విజయలక్ష్మి, శాంత కుమారి, రూత్‌మేరీ, రామకుమారి, షంషాద్, నసీమా, మల్లేశ్వరి పాల్గొన్నారు. **త్రిపురాంతకం :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు అరుణకుమారి, నాగరాజ కుమారి పాల్గొన్నారు. **.పొన్నలూరు :** అంగన్‌వాడీలకు ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **టంగుటూరు :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు కె. చిరంజీవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు జ్యోతి, లక్ష్మి, డి.కనకదుర్గ,1 సుభాషిణి, దయామణి పాల్గొన్నారు. **తర్లుపాడు :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు బొడ్డిచర్ల శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **చీమకుర్తి :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ల యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో తహశీల్దారు పిన్నిక మధుసూధనరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శారద, రమాదేవి, అంజమ్మ, రమణమ్మ పాల్గొన్నారు. **ముద్దిపాడు :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు మేరీ, రామాంజమ్మ పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు శ్రీనివాసరావుకు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ధనలక్ష్మి , రాధ, నాగలక్ష్మి, నాగేంద్రం, అంజమ్మ, నారాయణమ్మ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

12న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

స్థానిక శ్రీవివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో 1983, 85, 88 విద్యా సంవత్సరాల్లో చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గిద్దలూరులోని శారద టవర్స్ ఫంక్షన్ హాలులో ఈనెల 12న ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు నంద్యాలకు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ డి. క్రాంతి చైతన్య ఆధ్వర్యంలో ఈవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు జి.తులసిబాబు, జి.సునిల్‌బాబు, పి.హనుమంతారెడ్డి తెలిపారు. ఈ వైద్యశిబిరంలో బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పొన్నలూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పైరెడ్డిపాలెం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ పోటీలు ఆరు రోజులపాటు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు మండల సమావేశం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పి. అజిత తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

నేడు పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-బేస్తవారిపేట

మండల పరిధిలోని పిటికాయగుళ్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ సమ్మేళనం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అప్పటి విశ్రాంత ఉపాధ్యాయులు కాల్వ శ్రీనివాసులు, సత్యనారాయణ, కొండా సుబ్బారెడ్డి, మద్దుల సుబ్బారెడ్డి, శివ ప్రసాద్, పఠాన్ అల్లాబకాష్ ఖాన్, రామిరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి 1987-88 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందరూ తప్పక హాజరు కావాలని వారు కోరారు.

దళితులపై దాడులను ఖండించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

దళితులపై వైసిపి నాయకులను దాడులను అందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఎస్‌సిసెల్ మండల నాయకులు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజును విజయవాడ వద్ద దొడ్డి దారిన అదుపులోకి తీసుకొని చలో కావలి కార్యక్రమాన్ని భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కావలి వెళ్లకుండా పోలీసులు నాయుడుపాలెంలో మోహరించి స్థానికులను భయభ్రాంతులకు గురి చేయడం దారుణంగా వారు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ మండల అధ్యక్షుడు కొమ్ము భానుచందర్, రాష్ట్ర కార్యదర్శి ధర్నాసి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి మేడికొండ రవీంద్ర, నాయకులు మన్నం శ్రీనివాసులు, మేడికొండ శ్రీను, పిల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-పెద్దారవీడు

వెంకటరామన్న గూడెం హార్టికల్చర్ యూనివర్సిటీలో ఈ నెల 5 నుంచి 7 వరకూ 10వ ఉద్యాన కళాశాలల క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మార్కాపురంలోని ఎన్ఎస్ ఉద్యాన కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపారు. క్రీడల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు దుర్గాప్రసాద్, హరిష్‌కు ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ టి.జానకీరామ్ మంగళవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్‌విఎస్‌కె.రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పాటుపడితే గుర్తింపు

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎల్లో మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆరోపించారు. స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తులో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ పరంగా ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు పి. రూప్ కుమార్ యాదవ్, ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, సర్పంచి రామావత్ అరుణాబాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి నర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి సురేష్

సంక్రాంతి కప్ విజేత హైదరాబాద్ జట్టు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రంలో 'మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ (మెన్స్ డబుల్స్) టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో హైద్రాబాద్‌కు చెందిన చైతన్యరెడ్డి, విగ్నేష్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. విజయవాడకు చెందిన మౌళి, సిద్దార్థ జట్టు రన్నర్‌ప్ నిలిచింది. మూడు, నాల్గవ స్థానాల్లో గుంటూరుకు చెందిన సాయికుమార్, చంద్రగోపి, కడపకు చెందిన రెహమాన్, ఖాజా జట్లు నిలిచాయి. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 40 వేలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంది వెంకటనారాయణరెడ్డి, గాండ్ల సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడు వరికుంట్ల శ్రీనివాసులు అందజేశారు. ద్వితీయ బహుమతిగా రూ. 30 వేలు కోడి రామ్మూర్తి క్రీడా, ఆరోగ్య సేవా సంఘం అధ్యక్షుడు పిన్నిక నాగేశ్వరరావు, తృతీయ బహుమతిగా రూ. రూ. 25 వేల నగదును మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ రాధికా మల్లికార్జున్, నాల్గవ బహుమతిగా రూ. 20 వేలు ప్రముఖ న్యాయవాది భూపని కాశయ్య అందజేశారు. క్వార్టర్ ఫైనల్ చేరిన నాలుగు ఉత్తమ జట్లకు రూ. 5 వేల చొప్పున రూ. 20 వేల నగదును ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దొండపాటి మోహన్ రెడ్డి, మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అందజేశారు. విజేతలకు మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఎ.మురళి,సిఐ ఎం.భీమానాయక్, పంచాయతీరాజ్ ఇఇ పి.రమేష్‌బాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కోశాధికారి అశోక్‌రెడ్డి, మార్కాపురం స్పోర్ట్స్ అండ్ యోగ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు భీమవరం వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ అమీర్‌బాషా, ఉపాధ్యక్షుడు తిమ్మిశెట్టి సత్యం, జాయింట్ సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, కోశాధికారి కుందురు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

బహుమతి అందుకుంటున్న విజేతలు

నిబంధనలకు విరుద్ధంగా

లే అవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు

ప్రజాశక్తి-కనిగిరి

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్లు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని తహశీల్దారు ఉయ్యాల వాడ పుల్లారావు హెచ్చరించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కలెక్టర్, జేసీ ఆదేశాల మేరకు రియల్టర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రియల్టర్లు అన్ని నిబంధనలు పాటిస్తూ అనుమతులు పొందిన తరువాత మాత్రమే లేఅవుట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లను తొలగిస్తామని తెలిపారు. గత ఏడేళ్లుగా 196 లేఅవుట్లకు అనుమతులు కోరుతూ వినతులు వచ్చినట్లు తెలిపారు. అందులో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 166 లేఅవుట్లకు అనుమతులు నిరాకరించినట్లు తెలిపారు. ఎవరైనా సరే అనుమతులు పొందిన తరువాతనే లే అవుట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు పుల్లారావు

మార్కాపురం విద్యార్థికి బంగారు పతకం

ప్రజాశక్తి-మార్కాపురం

మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో గత నెలలో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని భగవతినగర్‌లో 23వ జాతీయ స్థాయి ఎస్క్యువై ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి చదివే విద్యార్థి పి.సాయివెంకట శివ పాల్గొని కెమిక్స్ విభాగంలో సత్తా చాటి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ కష్టించి పనిచేస్తే విజయాలు వాటంతట అవే వస్తాయన్నారు. అందుకు సాయి వెంకటశివ కృషి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా సాయి వెంకటశివను మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, పీడీ సోమశేఖర్‌రెడ్డి, ఎన్‌సిసి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దండా వెంకటరెడ్డి, మునెయ్య, వేణు గోపాల్, సమీఉల్లా, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటశివను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కార్మికవర్గ ప్రయోజనాలే ముఖ్యం

సిఐటియు నాయకులు వసంతరావు
ఘనంగా పతాకావిష్కరణ

ప్రజాశక్తి-చీరాల

కార్మిక వర్గ ప్రయోజనాల లక్ష్యంగా సిఐటియు అహర్నిశలు కృషి చేస్తూ వారి హక్కులు వారికి అందించేందుకు నిరంతరం పోరాటాలు చేస్తోందని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు బెంగళూరులో జరుగుతున్న సందర్భంగా మంగళవారం పేరాలలోని స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు పతాకావిష్కరణ ఘనంగా జరిగింది. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు బెంగళూరులో ఈనెల 18 నుంచి 22 వరకు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు ఎం వసంతరావు, ఎన్ బాబురావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గ విధానాల కోసం, కార్మిక వర్గ ప్రయోజనాల కోసం సిఐటియు నికరంగా పోరాడుతుందని, రాబోయే కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాద విధానాలను ఎదిరిస్తూ కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా సిఐటియు చీరాల పట్టణ కమిటీ సహాయ కార్యదర్శి ఎలిజిబెత్ రేఖ జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి సుధీర్, జి సుజీవన, సవనం మోజేష్, ఎం శంకర్, ఎస్‌కె కాలేషా తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో సిఐటియు జెండా ఆవిష్కరిస్తున్న ఎలిజిబెత్ రేఖ, రేపల్లెలో జెండా ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకుడు జె ధర్మరాజు

రేపల్లె: సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం కోరుతూ సీఐటీయూ జెండాలను ఆవిష్కరించారు. నెహ్రూ బొమ్మ సెంటర్లో సిఐటియూ రేపల్లె పట్టణ అధ్యక్షులు జే ధర్మరాజు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సిఐటియు సంవత్సరంలో 360 రోజులుపాటు అనేక పోరాటాలు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో జనవరి 19 నుంచి 22 వరకు బెంగళూరులో జరుగుతున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ జెండాల ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. జెండాల ఆవిష్కరణ సందర్భంగా దేశవ్యాప్తంగా కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పుష్కరించాలని పిలుపునిచ్చారు. కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, అసంఘటిత రంగంలోని ముఠా, భవన నిర్మాణం, రిక్షా, ఆటో తదితర కార్మికులకు భద్రత కల్పించాలని, కార్మికులు ఉద్యోగులందరికీ పెన్షన్ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పెద్ద సంఖ్యలో కార్మికవర్గం తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిర్బంధాన్ని ప్రయోగిస్తూ కార్మికవర్గం గొంతు నొక్కడం కోసం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని రద్దు చేయాలని, కార్మికుల సమస్యలు హక్కుల కోసం బ్రిటిష్ ప్రభుత్వంతో పోట్లాడి సాధించుకున్న హక్కులను కాలరాయటం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, వివిధ రంగాల్లో సీఐటీయూ నాయకులు యు రామకృష్ణ, కె ఆశీర్వాదం, ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న కోటా శ్రీనివాస కుమార్

మాజీ సర్పంచి రామాంజనేయరెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని శంకవరప్పాడు గ్రామ మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామాంజనేయరెడ్డి తల్లి సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అద్దంకి నియోజకవర్గ పరిరక్షణ సమితి నాయకులు, శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన పాలకమండలి అధ్యక్షులు కోట శ్రీనివాసకుమార్ మంగళవారం ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వి రాము, పీడీసీసీ బ్యాంకు మాజీ జిల్లా డైరెక్టర్ జగర్లమూడి యలమందారావు, అద్దంకి మండల రైతు విభాగం అధ్యక్షులు కందుర్తి రాఘవరెడ్డి, వైసిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షరీఫ్, మరియు వైస్సార్సీపీ పరిరక్షణ సమితి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను సక్రమంగా నిర్వహించాలి: డిఇఒ

ప్రజాశక్తి-చీరాల

పాఠశాల నిర్వహణ సక్రమంగా అమలు చేయడంలో ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పీవీజే రామారావు అన్నారు. మంగళవారం చీరాలలోని ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, భవిత కేంద్రాలని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నాడు నేడు కింద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ల పనితీరును నిరంతరం పర్యవేక్షణ చేయాలని, పని చేయకుండా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం కింద వాడుతున్న వంట సరుకుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని కోరారు. సంక్రాంతి పండుగ సెలవుల తర్వాత పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా సైన్స్ ఫెయిర్ నిర్వహణ కోసం అనువైన ప్రాంతాలను గురించి చర్చించారు. డీఈఓ వెంట నాడు నేడు నోడల్ ఆఫీసర్ పి సుబ్రమణ్యేశ్వరరావు, చీరాల మండల విద్యాధికారి డి నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, కో ఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి, ఆర్వీ రమణ తదితరులు ఉన్నారు.

వంట సామగ్రిని పరిశీలిస్తున్న డిఇఒ రామారావు

మాట్లాడుతున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్‌రావు

ఆహార ఉత్పత్తులపై శిక్షణ

ప్రజాశక్తి-చీరాల: మండలంలోని వైఎస్సార్ కెపి ఆధ్వర్యంలో ఆహార ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న ఈ ఆహార ఉత్పత్తులపై శిక్షణ తర్వాత మహిళలు సాంకేతిక పద్ధతులతో ప్రతి ఒక్కరి జీవన విధానం మెరుగుపరుచుకోవాలని, అధికమైన ఆదాయం పొందాలని ఆయన సూచించారు. ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ 120 మందికి మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వెంకటరమణ, ఏపిఎం ఎల్‌హెచ్ మోహన్‌రావు, ఏరియా కోఆర్డినేటర్లు, డిపిఎం రవికుమార్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చిలకలపూడి పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు

13న దక్షిణాది రాష్ట్రాల పొట్టేళ్ల పందేలు

ప్రజాశక్తి-రేపల్లె

సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13వ తేదీ మొట్టమొదటిసారిగా రేపల్లె పెనుమూడి పులిగడ్డ వారధి మధ్య దక్షిణాది రాష్ట్రాల గొర్రె పొట్టేళ్ల పందెపు పోటీలు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, కుర్రపు జాతి గొర్రె పొట్టేళ్ల మొదటి బహుమతి రూ.1,01,116, రెండో బహుమతి రూ.51,116, మూడో బహుమతి రూ.31,116, ఇవ్వనున్నట్లు తెలిపారు. నాటు జాతి గొర్రె పొట్టేలు మొదటి బహుమతి రూ.51,116, రెండో బహుమతి రూ.31,116, మూడో బహుమతి రూ.21,116 నగదు బహుమతులు అందజేస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 12వ తేదీ సాయంత్రం లోపు ఎంట్రీ ఫీజు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభిస్తారని, ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున, ఎంపీ నందిగం సురేష్, శాసన సభ్యులు సింహాద్రి రమేష్, మాజీ శాసన సభ్యులు దేవినేని మల్లికార్జునరావు, మోపిదేవి రాజీవ్, మోపిదేవి హరినాథ్ బాబు పాల్గొంటారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రతి గొర్రె పొట్టేళ్ల పందెపు పోటీల ప్రియులు, అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టామంగా సుబ్బారావు, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్తా, ఎంపీపీ పెనుమాల సుశీల, జడ్పిటిసి బుర్ర లక్ష్మి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి మేడికొండ సుధా చంద్రహాసన్‌రావు, సుఖవాసి, సతీష్‌బాబు, రేపల్లె మండల రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనంతవరం ఎన్‌టిఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు

అనంతవరంలో పరిషత్ నాటికల పోటీలు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో మంగళవారం ఎన్‌టిఆర్ కళాపరిషత్ అనంతవరం అధ్యక్షుడు గుదే పాండురంగారావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల పరిషత్ నాటికల పోటీలు అనంతవరం గ్రామంలో నిర్వహిస్తునట్లు పాండురంగారావు విలేకర్ల సమావేశంలో చెప్పారు. ఈ పోటీలు ఈ నెల 14వ తేదీన ప్రాంభమై 18వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. పోటీలలో పాల్గొనే వారికి ప్రదర్శన పారితోషికంతోపాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తున్నామని చెప్పారు. అంతేకాక ఉత్తమ నటీనటులకు కూడా బహుతులు ఉన్నాయని అన్నారు. ఈ పోటీలలో ప్రదర్శించే నాటికలు 14.1.23న పెట్రోమ్యాక్స్ పంచాయతీ, పక్కింటి మొగుడు, 15.1.23న అందని ఆకాశం, పేగురాసిన శాసనం, 16.1.23న చీకటి పువ్వు.. గమ్యస్థానాల వైపు, నాన్నా నేనొస్తా 17.1.23న రాతిలోతేమ, అతీతం, యాది, 18.1.23న గుడిఎనక నాసామి, వెండి అంచులు, పిపీలికం, గుర్తు తెలియని శవం ఉన్నాయి. చలి కారణంగా 6 గంటలకే పోటీలు ప్రారంభం అవుతాయని అధ్యక్షుడు తెలిపారు. విలేకర్ల సమావేశంలో నిమ్మల సాంబశివరావు, మండవ సుబ్బారావు, జి హరి ప్రసాదరావు, తారక, వెంకట సుబ్బారావు, పెదవల్లి చిన వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎడ్ల బలప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-పర్చూరు

సంక్రాంతి పండుగ సందర్భంగా బాపట్ల జిల్లా పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెం గ్రామంలో ఈనెల 11నుంచి 35వ జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు జరగనున్నాయి. 9 విభాగాలలో పోటీలు నిర్వహించనున్నారు. వీటితో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పొట్టేళ్ల పందేలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. గొట్టిపాటి మనుమంతరావు మెమోరియల్ పేరిట జరుగుతున్న పోటీల్లో గెలుపొందిన తొలి 7 స్థానాల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పెద్దసైజు ఎడ్ల విభాగంలో రూ.1,00,116, సబ్ జూనియర్ విభాగంలో రూ.35,116, సేద్యం విభాగంలో రూ.25,116, ఆరు పళ్లు, 4 పళ్లు విభాగాలలో రూ.25,116, 2 పళ్ల విభాగంలో రూ.20,116, పాలపళ్ల విభాగంలో రూ.15,116, పోలురాధ సీనియర్స్ విభాగంలో రూ.25,116, పోలురాధ జూనియర్స్ విభాగంలో రూ.20,116 ప్రథమ బహుమతిగా ఇవ్వనున్నారు. 14వ తేదీన ఆవుల అందాల పోటీలు ఉంటాయన్నారు. ఎడ్ల యజమానులకు చెరుకూరి వెంకటకృష్ణ జ్ఞాపకార్థ స్నేహిత బృందం భోజన వసతి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 19వ తేదీన పోటీలు ముగుస్తాయని నిర్వాహకులు వివరించారు.

కలెక్టర్ చల్లని 'చూపు'

- వృద్ధురాలికి కంటి వైద్యం చేయించిన విజయకృష్ణన్
- ఇల్లు కూడా మంజూరు చేసి.. ఆపై ఆర్థిక సాయం..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా ఓ వృద్ధురాలి కష్టాలను చూసి.. బాపట్ల కలెక్టర్ విజయకృష్ణన్ వెంటనే స్పందించారు. ఆమెకు కంటి వైద్యం చేయించి.. మంచి మనస్సును చాటారు. గుడిసెలో ఉంటున్న ఆమెకు ఇంటిని మంజూరు చేసి.. ఆర్థిక సాయం కూడా అందించారు. ఈ సందర్భంగా ఆ వృద్ధురాలు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కలెక్టర్ విజయకృష్ణన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న నాగమల్లేశ్వరి

బాపట్ల మండలం, స్టూవర్టుపురం గ్రామంలో నెల రోజుల క్రితం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ పర్యటించారు. ఆ సమయంలో రహదారి వెంట ఇల్లు కూడా సరిగా లేక ఇబ్బంది పడుతున్న వృద్ధురాలిని కలెక్టర్ పరామర్శించారు. 66 ఏళ్ల వృద్ధురాలు బల్లాని నాగమల్లేశ్వరి వయసు రీత్యా వచ్చిన అంధత్వంతో ఇబ్బంది పడుతుండటాన్ని గుర్తించారు. వృద్ధురాలి భర్త వెంకటసుబ్బయ్య మృతిచెందడంతో అప్పటినుంచి ఆమె ఒంటరిగానే ప్రభుత్వం నుంచి వచ్చే సామాజిక భద్రత పింఛన్‌పై ఆధారపడి జీవిస్తున్నట్లు తెలుసుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ ఆమెకు రెండు కళ్లకు శస్త్ర చికిత్స నిమిత్తం గుంటూరులోని శంకర నేత్రాలయం వారితో మాట్లాడారు. వృద్ధురాలికి ఉచితంగా వైద్యం చేయించారు. కంటి చూపు తిరిగి రావడంతో సదరు వృద్ధురాలు మంగళవారం కలెక్టర్ విజయకృష్ణన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆమె పేదరికాన్ని గమనించిన కలెక్టర్ మరో సహాయం చేసి.. మానవత్వాన్ని చాటుకున్నారు. శిథిలమైన పూరి గుడిసెను తొలగించి మంచి నివాసాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరుతూ కలెక్టర్ పక్కా గృహాన్ని మంజూరు చేశారు. గృహనిర్మాణం కోసం మరో రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని కలెక్టర్ అందించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

ఉద్యోగంపై ఆశ వదుకోవాల్సిందే..

కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగంపై ఆశ వదులుకోవాల్సిందేనని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. స్థానిక టిటిడిసి సమావేశ మందిరంలో మంగళవారం ఆయన డి.ఆర్.డి.ఎ. ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఆయన ఆరా తీశారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ, జగనన్న తోడు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు, వైఎస్ ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ చేయూత, పిఎంఎఫ్ఎంఈ పిఎంఈజిపి, ఉన్నతి, స్త్రీ నిధి, సీడాప్, జగనన్న పాలవెల్లువ వంటి పథకాలు అమలవుతున్న తీరును మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని మెరుగైన జీవనోపాధి కోసం లబ్ధిదారులు

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వినియోగించుకునేలా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లకుండా అంకెల గారడీ చేస్తూ ఇష్టం వచ్చిన సమాచారాన్ని పై స్థాయికి నివేదిస్తే చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. మద్దిపాడు, పుల్లలచెరువు ఏపిఎంలపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ పీడీ బాబూరావును ఆదేశించారు. పనితీరు పేలవంగా ఉన్న ఏపిఎంలందరికీ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే డిఆర్‌డిఏ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు విరుద్ధంగా ఏ స్థాయి అధికారి అయినా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జగనన్న లేఅవుట్లలో స్థలాలు పొందిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు అర్హతను బట్టి బ్యాంకు రుణాలు ఇప్పించడంతో పాటు ఇళ్ల నిర్మాణానికే వాటిని ఖర్చు పెట్టేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆసరా, చేయూత పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి ఆసక్తిని తెలుసుకుని మెరుగైన జీవనోపాధి కోసం పాడిపశువులు అందించడంపై దృష్టి పెట్టాలన్నారు. కిరాణా షాపులు, ఇతర వస్తువులు చేసుకుంటామని ముందుకు వచ్చిన వారికి కూడా ఆ మేరకు సహాయం చేయడంతోపాటు వాటిని నిర్వహిస్తున్న తీరును కూడా పరిశీలిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయకుండా లబ్ధిదారులు ముందుకు రావడం లేదంటూ వారిపై నెపం మోపినా ఊరుకోనన్నారు. వచ్చే నెలలో మరోసారి సమీక్షిస్తానని, సిబ్బంది. పనితీరులో పురోగతి కనిపించకపోతే కఠిన క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డిపిఎంలు, ఏసిలు, ఏపిఎంలు, సిసిలు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న మేయర్ సుజాత

'పైప్‌లైన్' పనుల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్ స్థానిక భాగ్యనగర్ మెయిన్ పైప్‌లైన్‌మీద పాత పైప్‌లైన్ల స్థానంలో ఏర్పాటు చేస్తున్న కొత్త తాగునీటి పైప్‌లైన్ పనులను నగర మేయర్ గంగాడ సుజాత మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 600 ఎంఎం డయా పైప్‌లైన్‌పై తరచూ లీకులు ఏర్పడి తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోందని తెలిపారు. 2009 సంవత్సరంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్ కావడంతో ఈ సమస్య వస్తోందని వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా పాత పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించడం జరిగిందన్నారు. ఆయన సూచనల మేరకు 600 ఎంఎం డయా ఎంఎస్ పైప్ పాత దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైప్‌లైన్ పనులు జరుగుతున్నందున నగరంలో తాగునీటి సరఫరాకు కాస్త ఆటంకం జరిగిందని తెలిపారు. బుధవారం నుంచి యథావిధిగా తాగునీటి సరఫరా ఉంటుందని చెప్పారు. మేయర్ వెంట స్థానిక కార్పొరేటర్ ఈదర వెంకట సురేష్ బాబు (చిన్ని), ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు.

సామిల్ యజమానిపై

చర్యలు తీసుకోండి

కలెక్టర్‌ను కోరిన జివి కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్ కనిగిరి పట్టణంలో లీజు ఒప్పందం ప్రకారం లీజు కొనసాగించకుండా మరొకరికి లీజుకు ఇచ్చిన సామిల్ యజమానిపై చర్య తీసుకొని, లీజుదారుడైన వినుకొండ సుబ్బయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్‌ను సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి కోరారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణంలో వినుకొండ సుబ్బయ్య కార్పెంటర్‌గా పనిచేస్తూ అదే పట్టణంలో రమేష్ సామిల్ యజమాని రాచగుండ్ల మోహన్‌రావు సామిల్‌ను 2020 సెప్టెంబర్ 28న లీజుకు తీసుకున్నారన్నారు. నెల అద్దె రూ.10 వేలు, అడ్వాన్సు రూ.70 వేలు, ఐదు సంవత్సరాలు లీజు పరిమితితో ఇద్దరూ ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. ఇద్దరి మధ్య ఐదు నెలలు ఎటువంటి వివాదాలు లేకుండా సాఫీగా సాగిందని, తరువాత వచ్చిన కరోనా పరిస్థితులు, వినుకొండ సుబ్బయ్య తల్లి మరణంతో కొంత కాలం సామిల్ నడవలేదన్నారు. దీనిని సాకుగా చేసుకొని సామిల్ యజమాని మోహనరావు మరొకరికి లీజుకు ఇచ్చారన్నారు. ఈ విషయం అడిగిన వినుకొండ సుబ్బయ్యపై యజమాని దౌర్జన్యం చేశారని, ఈ విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్లో సుబ్బయ్య ఫిర్యాదు చేయగా వారు పట్టించుకోలేదన్నారు. దీంతో మనస్తాపం చెందిన సుబ్బయ్య ఆత్మహత్య ప్రయత్నం చేశాడని, ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారన్నారు. జైలు నుండి వచ్చిన సుబ్బయ్య పలు మార్లు స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్నా ఆయన గోడును ఎవరూ పట్టించుకోలేదన్నారు. దీంతో సుబ్బయ్య గత 25 రోజుల నుండి స్థానిక పోలీసు సర్కిల్ ఆఫీసు ఎదుట రిలే దీక్ష చేస్తున్నారన్నారు. వృత్తి కోల్పోయి ఉపాధిలేక సుబ్బయ్య కుటుంబం బజారున పడిందని, ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. మిల్లు యజమాని, లీజుదారుని మధ్య ఏర్పడిన ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

జీవో నెం.1 ప్రతులను

భోగి మంటల్లో దహనం చేస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా రాష్ట్ర ప్రభుత్వం అప్రజాస్వామికంగా తెచ్చిన జీవో నెంబర్.1ని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయని, భోగి పండుగ రోజున రాష్ట్ర వ్యాప్తంగా ఆ జీవో ప్రతులను భోగిమంటల్లో దహనం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. మంగళవారం బాపట్ల వచ్చిన సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి సహకారం లేకుంటే సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ఒక్కరోజు కూడా పాలన సాగించలేరని అన్నారు. జగన్ కోరినప్పుడల్లా కేంద్రం ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేస్తున్నందువల్లనే వైసిపి రాష్ట్రంలో

మాట్లాడుతున్న కె.రామకృష్ణ

అధికారంలో మనుగడ సాగిస్తోందని చెప్పారు. జగనన్న ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడానికి లబ్ధిదారులకు ఒక్కొక్కింటికి రూ.5 లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలను వెంటనే పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు రామకృష్ణ తెలిపారు.

సచివాలయ సేవలపై

ప్రజలకు అవగాహన కల్పించాలి

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్ సచివాలయాల్లో అందుతున్న వివిధ రకాల సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నగర పరిధిలోని గుడిమెళ్లపాడు సచివాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. సచివాలయాల్లో అందుతున్న సేవలు కరెంటు బిల్లు కట్టడం, లామినేషన్ సర్వీస్‌లు, ప్రాపర్టీ, వాటర్ టాక్స్‌లు, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు, కులధృవీకరణ పత్రాల జారీ గురించి ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ప్రతిరోజూ 25 మందికి తగ్గకుండా సచివాలయ సేవలు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని

రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్

చెప్పారు. సిబ్బంది ఏకరూప దుస్తులు ధరించాలని చెప్పారు. సచివాలయ పరిధిలో జరుగుతున్న ఈబిసి సర్వే, పిఎం-జెఎవై సర్వేల పురోగతి గురించి సిబ్బందితో చర్చించారు. సర్వేలు త్వరగా పూర్తి చేయడానికి వారికి పలు సూచనలు చేశారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ప్రజల నుంచి యూజర్ ఛార్జీలు వసూలుచేయాలని చెప్పారు.

ఉత్సాహంగా స్థాయీ సంఘాల సమావేశం

జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు సన్మానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్ జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన స్థాయి సంఘాల సమావేశాలు ఉత్సాహంగా సాగాయి. ఆయా స్థాయి సంఘాలలోని సభ్యులు అర్థవంతమైన చర్చను లేవనెత్తారు. తొలుత ఇటీవల మరణించిన పర్చూరు జడ్పీటిసి సభ్యురాలు కొల్లా గంగాభవాని ఆత్మకు శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ 2వ కమిటీ గ్రామీణాభివృద్ధి, 3వ కమిటీ వ్యవసాయ సంబంధిత, 4వ కమిటీ విద్య, వైద్యం, 5వ కమిటీ మహిళా, శిశు సంక్షేమం, 6వ కమిటీ శిశు సంక్షేమము, 1 మరియు 7 స్థాయీ సంఘాల సభ్యులు సంబంధిత శాఖాధికారులతో అజెండా అంశాలపై సమీక్షలు నిర్వహించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు వివరణ ఇచ్చారు. 3వ కమిటీ వ్యవసాయ సంబంధిత వ్యవహారాలపై వైస్ ఛైర్మన్ యన్నాబత్తిన అరుణ, 5వ కమిటీ మహిళా, శిశు సంక్షేమానికి కొండపి జడ్పీటిసి సభ్యురాలు మారెడ్డి అరుణ అధ్యక్షత వహించారు. జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధుల నుండి ప్రకాశం జిల్లాలోని వివిధ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న 10 తరగతి విద్యార్థినీ విద్యార్థులకు స్టడీమెటీరియల్, జామెంట్రీ బాక్స్‌లు ఏర్పాటు చేయటానికి 10 లక్షలు మంజూరు చేసిన వివిధ సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మని ఘనంగా సన్మానించారు. సమావేశంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.